విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో ఏపీ ముందంజలో ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ బుధవారం అన్నారు. మండలంలోని దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకం వైద్య శిబిరం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు ప్రతి ఒక్కరు చిన్న, పెద్ద అని తేడా లేకుండా షుగర్, బీపీ నుండి దీర్ఘకాలిక వ్యాధుల వరకు ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు, అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పీహెచ్సీ వైద్యులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పూర్తి ఆరోగ్యం : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలు పూర్తిగా ఆరోగ్యవంతులు అవుతారని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక బేతవోలు లోని ప్రభుత్వం పాఠశాలలో ఆరోగ్య కేంద్రంలో 26, 27, 28, 29, 30 సచివాలయాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు గోర్ల శ్రీను, అర్యోగ మిత్రలు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

8న రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 18 ఖో-ఖో జట్ల ఎంపిక

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 8వ తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లా తరఫున రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొనే జట్ల ఎంపికను ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఎస్.ఎస్, కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లాల ఖో- ఖో సంఘం ఆధ్వర్యంలో అండర్ 18 బాలబాలికల ఖో- ఖో జట్ల ఎంపిక జరుతున్నట్లు కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘం కార్యదర్శి మడక ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2006 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువుల మొత్తం 250 పాయింట్లు మించకుండా ఉండాలన్నారు. క్రీడాకారులు మధ్యాహ్నము 2.00గంటల సమయంలో రిపోర్టు చేయలన్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి వచ్చు క్రీడాకారులు వారితో పాటు పదవ తరగతి మార్కు లిస్టు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావన్నారు. ఎంపికైన బాలబాలికల ఇరుజట్లకు శిక్షణ శిబిరంను నిర్వహించి, ఈనెల 20 నుండి 22 వరకు యాదమర్రి, చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు మడక ప్రసాద్ తెలిపారు.

అర్హులందరికీ వైఎస్సార్ సంపూర్ణ పోషణ

విశాలాంధ్ర-కూచిపూడి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి కేంద్రం ద్వారాఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తూ పంపిణీ చేయిస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ ఆహారం అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందించాలని గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి సూచించారు. కూచిపూడి హైస్కూల్లో బుధవారం సచివాలయ పరిధిలోని 5 అంగన్వాడీ కేంద్రాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన పోషకాహార ఎగ్జిబిషన్ ని ఆమె లాంచనంగా ప్రారంభించారు. సందర్భంగా ఆమె కార్యకర్తలకు పలు సూచనలు అందించారు. కూచిపూడి, బార్లపూడి అంగన్వాడికార్యకర్తలతో పాటు తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మండల సచివాలయం కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ఎండిఓ జి సుధాప్రవీణ్, రోటరీ క్లబ్ సభ్యుడు కొండవీటి అమర బాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

338 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పి.హెచ్.సి పరిధిలో కూచిపూడి సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో 338 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కూచిపూడి సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో కూచిపూడి ,బార్లపూడి నుంచి రోగులు వచ్చారు. ఈ శిబిరంను సర్పంచి కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి ప్రారంభించగా వైద్యాధికారులు డాక్టర్ ఎం వేదరాజు, డాక్టర్ జె ఫణి కుమార్, డాక్టర్ ఎస్ సాయి కిరణ్, డాక్టర్ ఏ నిహారిక, హెచ్ రాంబాబులు పరీక్షలు నిర్వహించారు. తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎండిఓ జి సుధాప్రవీణ్, కార్యదర్శి ఇస్లావత్ భవాని తదితరులు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి విద్యార్థులకు ప్రధానమంత్రి ప్రశంసలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన పరీక్షా పేచర్చకు కొమ్మారెడ్డి విద్యార్థులు ప్రధాని ప్రశంసాపత్రాలు పొందడం పై కొమ్మారెడ్డి హైస్కులు డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిషోర్ బుధవారం పాత్రికేయులకు వివరిస్తూ గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆన్ లైన్ ద్వారా విద్యారంగం గురించి పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారని, ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి హైస్కూల్ నుంచి దాదాపు 150 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరీక్షకు హాజరయ్యారని అన్నారు. విద్యారంగం గురించి కొన్ని ప్రశ్నలు ప్రధానమంత్రి రాతపూర్వకంగా అడగారని అన్నారు. విద్యార్థులు అందించిన అభిప్రాయలను, అడిగిన ప్రశ్నలకు సమాధానాలను చూసిన ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేస్తు బుధవారం ప్రధానమంత్రి ఢిల్లీ కార్యాలయం నుండి విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ఇచ్చారని కిషోర్ తెలిపారు. ఇంతటి ఘనకీర్తిని సొంతం చేసుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, హెచ్ఎం శ్రీనివాసరావు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

పరీక్ష కేంద్రంలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఒకవైపు విద్యార్థులకు బుధవారంఎఫ్ఏ-2 పరీక్షలు జరుగుచుండగా మరొకవైపు జగనన్నరోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఘటన మొవ్వ మండలంలోని కూచిపూడి సిద్దేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో చోటుచేసుకుంది. పాఠశాల హెచ్ఎం ఎన్ఎస్ సాయికుమార్ సూచనలతో పరీక్షలు కిందతరగతి గదిలో జరుగుతున్న పరీక్షలుపై అంతస్తులోకి మార్చి నిర్వహించినా జనాల రణగణ ధ్వనులతో పరీక్షలు రాసే విద్యార్థులకు ఏకాగ్రత కొరవడింది. మంగళవారం నుంచి ప్రారంభమైన పరీక్షలకు రెండో రోజు హిందీ, సైన్స్ పరీక్షలను 3 నుంచి 10వ తరగతి వరకు రెండు వందల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వైద్య పరీక్షలు సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. భవిష్యత్తులోఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు పునరా లోచించుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రజల ఆరోగ్యమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-గన్నవరం : ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా జగన్న ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరంలో సచివాలయం-3లో బుధవారం జగన్ అన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య, నాగేశ్వరావు, జడ్పీటీసీ కోప్షన్ సభ్యురాలు ఎండీ గౌసాని, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా స్థాయి 'జగనన్నకు చెబుదాం (స్పందన)' కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి ఇది మరింతగా దోహదపడుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో బుధవారం 'జగనన్నకు చెబుదాం' మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డీఈవో తాహెరా సుల్తానా, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డీఆర్డీఏ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, ఐకేపీ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, భూసర్వే సమస్యలపై అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసం "జగనన్నకు చెబుతాం" ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. మండల స్థాయి సర్వేయర్ ఈ కార్యక్రమానికి ఎందుకు గైర్హాజరయ్యారని తహసిల్దార్ శ్రీవిద్యను జెసి ప్రశ్నించారు. డివిజనల్ ఇన్స్పెక్టర్ ఎక్కడ అని ఇన్చార్జ్ ఆర్డిఓ ను జాయింట్ కలెక్టర్ ప్రశ్నించారు. ఆ ఇద్దరు అధికారులు 10 నిమిషాల్లో తన ఎదుట ఉండాలని ఆమె ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారి సైతం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరు కాలేదని, గైర్హాజరైన అధికారులకు షోకాజు నోటీసు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రజలు వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చే ఎండార్స్మెంట్లను తప్పనిసరిగా పరిశీలించి సరిగా ఇచ్చారో లేదో గమనించాలని అవసరమైతే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులకు సూచించారు. ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం

జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

విశాలాంధ్ర-వీరులపాడు: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, వైకాపా ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం, మహిళా ఆర్థిక స్వాలంబనకు సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక అన్నారు.వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ నిధులతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారికలతో కలిసి అర్హులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కోటీరు లక్ష్మి, మండల జడ్పిటిసి సభ్యురాలు కీర్తి సౌజన్య, జుజ్జూరు గ్రామ సర్పంచ్ రమావత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసమే ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-బంటుమిల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం కంచడం గ్రామ ప్రైమరీస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చినబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఇంటి దగ్గరే బీపీ, హెచ్బి, డయాబెటిస్, మలేరియా, వంటి ఆరోగ్య పరీక్షలు చేసి తగిన వైద్య సాయం చేస్తారని తెలిపారు. డాక్టరు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్స్ చేయడం, గ్రామాలలో నిపుణులు అయిన వైద్యులు ద్వారా ఉచితంగా వైద్య సాయం చేస్తారని తెలిపారు. బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సాయం చేశారని, ల్యాబ్ పరీక్షలు, కంటి పరీక్షలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జోగి రాజీవ్, డాక్టర్స్ రంగనాథ్ (ఆర్థోపెడిక్), సురే,ఖ పిల్లల డాక్టరు, కంటి వైద్య నిపుణులు, కంచడం సర్పంచ్ బండారు చంద్ర శేఖర్, వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు స్ఘనం మహేష్, నాయకులు మలిశెట్టి రాజిబాబు , మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగుల బాబురావు ఎంపిడిఓ జె స్వర్ణ భారతి, తహశీల్దార్ ఎం సత్యన్నారాయణ, వైద్యాధికారులు సిహెచ్ సౌందర్య, కె సువర్చల, వి జయశ్రీ , వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్స్ సమాజాన్ని ప్రతిబింబిస్తాయి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): కార్టూన్స్ సమాజాన్ని అత్యంత దగ్గరగా ప్రతిబింబిస్తాయని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కోసా, ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కార్టూన్స్ వేయటంపై శిక్షణా శిబిరాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపిశెట్టి మల్లయ్య విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా స్వల్ప మాటలతో, చిట్టిచిట్టి బొమ్మలతో అద్భుతమైన సందేశాన్నిందించటమే కాకుండా ఆలోచింపజేస్తాయన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న అంశాలలో నిరంతర సాధన చేయటం ద్వారా మరింత రాణింపును పొందాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కమిటీ సభ్యులు యేందూరి కిషోర్, కార్టూనిస్టులు నాగిశెట్టి, రాము, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యాపకులు డాక్టర్ జీ కృష్ణవేణి, వీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల ఆర్థిక ఉన్నతికి సంఘ్ పానెల్ కే ఓటు వేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే కార్మికులకు నీతి నిజాయితీగా లబ్ధి చేకూర్చే సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సి.సీ.ఎస్ ప్యానల్‌లో పోటీ చేస్తున్న వారికి ఓటేసి గెలిపించాలని అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ యడ్ల నాగేంద్రబాబు, డివిజనల్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరావు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ జనరల్ సెక్రటరీ గూటాల పాపారావు రైల్వే ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సి అండ్ డబ్ల్యు కోచింగ్ డిపోలో జరిగిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ సంఘ్ ప్యానెల్ కార్మికులకులకు ప్రయోజనకరంగా ఉండే స్కీములను తీసుకొచ్చి, ఉద్యోగులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేశామన్నారు. కార్మికులు లోనుకు అప్లై చేసిన వెనువెంటనే రుణం మంజూరు చేసే విషయంలో సరళతరం చేసి అతి తక్కువ సమయంలో ఖాతాలో డబ్బులు వేయడం జరిగిందన్నారు.ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ జనరల్ కార్యదర్శి గూటాల పాపారావు మాట్లాడుతూ సంఘ్ అన్ని వర్గాల కార్మికులకు సమన్యాయం చేస్తూ ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఓబిసి అసోసియేషన్ సభ్యులను కూడా తమ ప్యానెల్‌లో చేర్చడం శుభదాయకమన్నారు. ఓటు బ్యాంకుగా చూసిన యూనియన్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. డివిజన్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరావు మాట్లాడుతూ సిసిఎస్ ను లాభాల బాటలో నడిపిన చరిత్ర సంఘ్ దేనని ,రాబోయే కాలంలో కార్మికులకు మరిన్ని స్కీములు తీసుకొచ్చి సేవలను మరింత విస్తరింప చేసేందుకు మీ ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్,ఏ.డి.ఎస్ రాజీవ్,ఆల్ ఇండియా ఓ.బీసి. అసోసియేషన్ ఏ.ఢి ఎస్ చంద్రశేఖర్, మెంబర్లు దేగల శీను, అల్లం రమేష్, అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి వి వి రత్నం, చైర్మన్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

8న ప్రేరణ పరిచయ సభ, కవి సమ్మేళనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మల్లెతీగ సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఆదివారం సాయంత్రం ఠాగూర్ గ్రంథాలయం భవనంలో దేవుడు తప్పిపోయాడు కవితా సంకలనంపై పీఠికలు, విశ్లేషణ వ్యాస సంకలనం ప్రేరణ పరిచయ సభ, అనంతరం కవి సమ్మేళనం జరుగుతాయని సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ తెలిపారు. సాహితీ ప్రముఖులు డాక్టర్ ఎం ప్రభాకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, జి లక్ష్మీ నరసయ్య, ముప్వా శ్రీనివాసరావు, అన్నవరపు బ్రహ్మయ్య, అరసవిల్లి కృష్ణ పలువురు కవులు పాల్గొంటున్నారని తెలిపారు.

పవన్‌కు నోటీసులు విడ్డూరం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 22వ రోజు భవననిర్మాణ కార్మికులు చేస్తున్న దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు త్వరలోనే కేసుల నుండి పూర్తిగా విముక్తి పొందుతరన్నారు. జన సేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు పోలీసులు నోటిసులు ఇవ్వడం విడ్డురంగా ఉందన్నారు. ఆక్రమంగా పోలీసులతో జగన్‌మోహనరెడ్డి చట్టా వేతిరక పనులు చేయిస్తునడన్నారు. పోలీసులు కూడ ప్రభుత్వం అడమనట్లు అడి ప్రజలలో చులకన అవుతున్నరని గుర్తు పెట్టుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సనకా సుబ్బారావు, పోలగాని కృష్ణయ్య, వేసుపోగు సుందరయ్య, దాసు శ్యాంప్రసాద్, సలుమూరి తిరుపతి, మానుపాటి జేమ్స్, కొత్రా మరియదాసు, కేసరపల్లి చంటి, దొడ్డవరపు కిరణ్, మహంకాళి శేఖర్‌బాబు, గడిదేసి రాము, వంగా ఇమ్మానుయేలు, కల్లేపల్లి సుబ్రహ్మణ్యం, కోపూరి రజినీకాంత్, ఓంశెట్టి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

అమరణ నిరాహార దీక్షలు

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు విడుదల కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్‌లను బుధవారం పరామర్శించి మాజీ ఎమ్మెల్యే, గుడివాడ టిడిపి ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు వారి దీక్షకు మద్దతు తెలిపారు.

దోసపాడులో దద్దరిల్లిన రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా దోసపాడు ఎన్టీఆర్ సర్కిల్ లో రిలే నిరాహార దీక్ష బుధవారం దద్దరిల్లింది. ఆ దీక్షకు ముఖ్య అతిథులుగా టిడిపి బీసీ విభాగం రాష్ట్ర నాయకులు వీరంకి గురుమూర్తి, ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం క్షీణించి నియంతృత్వం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సజ్జ శివకుమార్, నాయకులు విజయ ప్రకాష్, గోగం రామారావు, మహిళా మహాశక్తి నాయకురాలు చలసాని దివ్య, తదితరులు పాల్గొన్నారు.

గన్నవారంలో రిలే నిరహారదీక్షలు

విశాలాంధ్ర-గన్నవరం : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 22వ రోజు రిలే నిరహారదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గన్నవారాం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల అధ్యక్షులు అరుమల్ల వెంకట కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, బాపులపడు అధ్యక్షులు దాయాల రాజేశ్వరవు, జూపల్లి సురేష్, బొడ్డపాటి రవికుమార్, మాజండవ లక్ష్మీ బూసే సరితా, బూసే నాగ ప్రసాద్, మూల్పూరి సాయి లక్ష్మీ,యం సత్యనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం రాత్రిమొవ్వ మండలం పెదసనగల్లు గ్రామంలో పామర్రు నియోజకవర్గ ఇన్ చార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన కులాల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర, మొవ్వ మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, పమిడిముక్కల మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగమనేని బాబూరావు, తోట్లవల్లూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు భీమవరపు అంజి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాసు, తదితరులు సాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ వృత్తి కళాకారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆధ్యాత్మిక, దైవ సంబంధిత, శుభ కార్యాలలో మంగళ వాయిద్యాల విశిష్టత ఎంతో ఉందని, మంగళ వాయిద్యాల కళనే వృత్తిగా చేసుకొని, నమ్ముకుని జీవిస్తున్నవారు ఎందరో ఉన్నారని వారి సమస్యలను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించి ఆదరణ కల్పించి ఆదుకుంటే వారి వృత్తికి జీవం పోసినట్లవుతుందని, ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక, సాంఘిక, సాహిత్య, సాంస్కృతిక పోషకులు డాక్టర్ వేముల హాజరత్తయ్య గుప్త ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాయి బ్రాహ్మణ వాద్య వృత్తి కళాకారుల శిక్షణ కేంద్రం, వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో టిటిడి బోర్డు మెంబర్ సిద్ధ పట్నం యానాదయ్య, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ సంచాలకులు మల్కాపురం కనకారావులకు అయోధ్య నగర్ రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా గల వాద్యవృత్తి కళాకారుల శిక్షణ కేంద్రంలో ఘన సత్కారం జరిగింది. ముఖ్యఅతిథిగా గుప్తా, శిక్షణ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు గోను గుంట్ల యలమందరావు తదితరులు వారిని పుష్పమాలాంకృతులను చేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. గుప్తా మాట్లాడుతూ అత్యంత ధనవంతులు కూడా శుభకార్యాలు ఘనంగా చేస్తూ మంగళ వాయిద్యాల ఏర్పాటు విషయంలో తక్కువగా ఆలోచిస్తున్న క్రమంలో వృత్తి కళాకారుల జీవనం అగమ్యంగా మారిందని మంగళ వాయిద్యాలు కళా పరిరక్షణ అందరం కృషి చేసి వారిని ఆదుకునే అవసరం ఎంతో ఉందన్నారు. నిడమానూరు యలమందరావు, వై శ్రీనివాసరావు, వినుకొండ నాగరాజు, విజయలక్ష్మి శ్రీదేవి, రాజేశ్వరి, మురళీకృష్ణ, కందుకూరి మనోహర్, ఆకునూరు సుబ్బారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాదస్వర సహకారం సురవరపు విజయ్, డి శ్రీను లు అందించగా డోలు తో రాయవరపు చక్రధరరావు, రాయపాటి వెంకటేశ్వరరావులు నిండుగా సహకరించారు.

బైక్, కారు ఢీ- హోంగార్డు మృతి

విశాలాంధ్ర-నందిగామ: మునగచర్ల సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందాడు. సీఐ హనీష్ తెలిపిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం నందిగామ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న గుడెటీ కిషోర్(36) విధి నిర్వహణలో భాగంగా మోటార్ సైకిల్‌పై జగ్గయ్యపేట వైపు వెళ్తుండగా... అదే మార్గంలో ఖమ్మం వైపు వెళ్లేందుకు వెనక నుండి వస్తున్న కారు మోటార్ సైకిల్ ఢీకొట్టింది. ఈ ఘటనలో కిషోర్ కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కిషోర్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు, సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, కిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు ప్రభుత్వాసుపత్రి తరలించారు, కిషోర్ మృతి చెందటం బాధాకరమని, కుటుంబానికి శాఖా పరంగా సహాయ సహకారాలు అందజేస్తామని సీఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు సీఐ తెలిపారు.

రాజధాని ప్రాంతంలో అక్రమ లేఔట్ల తొలగింపు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధిలోని పాతపాడు, నున్న, అంబాపురం గ్రామాలలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వేసిన అక్రమ లేఔట్‌లను ఏపీ సీఆర్‌డీఏ అధికారులు బుధవారం పొక్లయినర్‌తో తొలగించారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ భూములలో అక్రమంగా వేసిన లేఔట్‌లలోని రోడ్లు, సర్వే రాళ్లను తొలగించమని ఏపీ సీఆర్‌డీఏ కమీషనర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు తీసుకో కుండా రోడ్లను నిర్మించి ప్లాట్లుగా విడగొట్టి అమాయక ప్రజలకు విక్రయిచడం వల్ల ప్రభుత్వానికి భారీగా గండిపడుతుందన్నారు. సర్వే 279/3బీ, 536పీ, 698 నున్న గ్రామం, 36/3 అంబాపుం గ్రామం, 362, 366 పాతపాడు గ్రామాలలో వేసిన రోడ్లను ధ్వంసం చేశారు. అనధికార లేఔట్‌లలో ప్లాట్స్ అమ్మట, చట్టరీత్యా నేరమని, అట్లు చేసిన యెడల శిక్షార్హులని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని చెప్పారు. అనధికార లేఔట్‌లలో ప్లాట్స్ కొనుగోలు చేసి భవన నిర్మాణానికి అనుమతు మంజూరు చేయబడవని, మౌలిక సదుపాయాల కోసం ఇబ్బంది పడతారని హెచ్చరించారు. ఏపీ సీఆర్‌డీఏ పరిధిలోని ప్రజలు అనుమతి పొందిన లేఔట్‌లలో మాత్రమే ప్లాట్స్ కొనుగోలు చేయాలని సూచించారు. అనుమతి పొందిన లేఔట్‌లలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఏమైనా అనధికార లేఔట్‌లు, అనధికార కట్టడములు గుర్తిస్తే ఏపీసీఆర్‌డీఏకు సమాచారం తెలియజేయాలని కోరారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కక్షపూరితంగా అక్రమ కేసులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహారిస్తూ.. అక్రమ కేసులు విధించి ఇబ్బందులకు గురి చేస్తుందని సీపీఐ నాయకులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు మరియు అరెస్టులను నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణంలో గత 26 రోజులుగా జరుగుతున్నటువంటి దీక్ష కు జగ్గయ్యపేట నియోజకవర్గ భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో బుధవారం కొణకంచి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి దశరథ రామారావు, కాకుమాను అశోక్, కాసాని శ్రీనివాసరావు సారథ్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున దీక్షను చేపట్టారు. ఈ దీక్షలో కూర్చున్న వీరికి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శివరామ్, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు.ముందుగా రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్(ముక్త్యాల రాజా) జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి చేపట్టిన నిరాహారదీక్షకు సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి వల్లంకొండ బ్రహ్మం, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, పట్టణ సహాయ కార్యదర్శ అసదుల్లా, పార్టీ సీనియర్ నాయకులు పొ న్నం నరసింహారావు, పెనుగంచిప్రోలు మండల కార్యదర్శి కనకపూడి బాబురావు, అనిగండ్లపాడు గ్రామ కార్యదర్శి గద్దం శ్రీనివాసరావు ,ఎ ఐ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి యంద్రపల్లి భాను , సీనియర్ నాయకులు, చాగంటి శ్రీనివాసరావు, వేల్పుల కాంతయ్య, భోగ్యం నాగులు, జక్కులూరి శ్రీను ,జక్కులూరి స్వామి కొమ్ము శ్రీను తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో కూర్చున్న వారికి టిడిపి నాయకులు రాష్ట్ర గ్రీవెన్స్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, శ్రీరాం సాయి ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ లీడర్, ఎలమంచిలి రాఘవ, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కళ్యాణం బ్రదర్స్, కానూరి కిషోర్,గుత్తా సురేష్, సూర్యదేవర రాంప్రసాద్, కొఠారు రాంబాబు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు %ఽ% వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, ఇక్రి నరసింహారావు, సంకా భాస్కర్, షేక్ సయ్యద్ అన్వర్, మారేపల్లి శౌరి, కటికల అనిల్, అట్లూరి వెంకటేశ్వరరావు, వక్కంతుల వాసు, గుత్తా పార్థసారథి, కర్నాటి రఘు, రాటకొండ శేషగిరి, నాయిని రజిని, షేక్ నబి సాహెబ్, పితాని శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'పరీక్షా పే' చర్చలో విద్యార్థినికి పీఎం లేఖ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలుకు చెందిన షేక్ మహబూబి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుంచి లేఖ అందుకుంది. గత ఏడాది స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కొందరు విద్యార్థులు పరీక్షా పే చర్చ పేరుతో తమ అభిప్రాయాలు కేంద్రప్రభుత్వంతో ఆన్‌లైన్‌లో పంచుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ.మెహబూబికి ప్రోత్సాహం ఇచ్చి పరీక్ష పే చర్చలో పాల్గొనే విధంగా చేశారు. బుధవారం ప్రధాని కార్యాలయం నుంచి అభినందన లేఖ అందుకున్న మెహబూబి తండ్రి జాఫరుతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులతో ఆనందం పంచుకున్నారు. ఇన్చార్జి హెచ్ ఎం పి సునీల్ కుమార్, ముక్కా సత్యనారాయణ,వేగినేటి వెంకటరమణ,రాఘవాచారి ,దానయ్య, సుబ్బారావు, జడ్ జి ప్రభుదాస్, జిలానీ, పి వెంకటేశ్వరరావు, బాబూప్రసాద్ , రాము నాయక్, కాంత, సుమలత తదితరులు మహబూబిని అభినందించారు.

7న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడలోని దాసరిభవన్‌లో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సమావేశం ఈ నెల 7వ తేది శనివారం మధ్యాహ్నం 2:00 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పాల్గొంటారని పేర్కొన్నారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సభ్యులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

కొండపల్లి ఐడియాలో ఏసీబీ దాడులు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఐడియాలోని సెంచరీస్ ఫార్మా షూటికల్ కంపెనీ నుండి బాయిలర్ ఫిట్టర్ నాగభూషణం, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ విజయవాడ ఎం సత్యనారాయణకు ఇవ్వడానికి రూ.1.10 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి బుధవారం పట్టుకున్నారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ స్నేహిత మాట్లాడుతూ, మూడు నెలల క్రితం సెంచరీ కల్ కంపెనీ వారు బ్యాంకు లోన్ సాయంతో రూ.25 లక్షలు వెచ్చించి కొత్త బాయిలర్‌ను కొన్నారు. దీనిని తమ కంపెనీలో ఏర్పాటు చేసుకోవడానికి పై అధికారుల అనుమతి అవసరమై ఉంది. దీని కొరకు కంపెనీ యజమానులు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ విజయవాడ ఎం సత్యనారాయణను కలవగా అనుమతుల కోసం రూ.3.50 లక్షలు ఇవ్వాలని అన్నారు. ఈ డబ్బులు బాయిలర్ ట్విట్టర్ నాగభూషణం ద్వారా ఇవ్వాలని కూడా తెలిపారు. అసలుకే ఇబ్బందులతో సతమతమవుతున్న కంపెనీ యాజమానులు బుధవారం వారికి డబ్బులు ఇస్తున్నట్లు ఏసీబీ వారికి తెలిపారు. బుధవారం దాడులలో పట్టుబడిన నాగభూషణం ఏపీ స్టేట్‌డైరెక్టర్‌ఆఫ్ ఫైనాన్స్ వారికి కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని కూడా తెలిపారని అన్నారు. ఈ దాడిలో డీఎస్పీలు శ్రీనివాసరావు, శరత్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, శివకుమార్, మరియు ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రిల్ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి : తులసి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల డ్రిల్ టీచర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో గుంటుపల్లికి చెందిన తులసి వినతి పత్రాన్ని అందజేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు పాఠశాలలో జరుగుతున్న డ్రిల్ టీచర్ బాగోతాలపై ఫిర్యాదు చేసింది. కలెక్టర్ ఈ విషయంపై స్పందిస్తూ ఎంఈఓ స్థాయి అధికారులకు విచారణ చేయాలని ఆదేశించారు. విచారణ చేసిన అధికారులు ప్రతి స్కూలులో(విద్యార్థులతో మసాజులు) ఇలాంటివి మామూలే అంటూ, మీకు ఇష్టం లేకపోతే వేరే స్కూల్లో నేనే మాట్లాడుతానంటూ ఉచిత సలహాలు ఇచ్చారంటూ, కనీసం వ్యాయామ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోలేదని, ఇప్పటికీ ఆ టీచర్ అదే స్కూల్లో విధులు నిర్వహిస్తూ మిగతా విద్యార్థులను భయపెట్టి తనకు అనుకూలంగా లెటర్లు రాయించుకుంటుందంటూ తక్షణమే డ్రిల్ టీచర్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థిని తల్లి తులసి ఫిర్యాదు చేశారు.

అన్యాయాలు, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ,వెంటనే నారా చంద్రబాబునాయుడు ని విడుదల చేయాలని"బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 22వ రోజు చేరింది. ఈ దీక్షలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కంచికచర్ల టౌన్, నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలకు జనసేన నేతలు, స్థానిక తెదేపా నేతలతో కలిసి దండలను వేసి దీక్షను ప్రారంభించి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హింసాత్మక పరిపాలన కొనసాగుతోందని, చంద్రబాబునాయుడు, లోకేష్‌లను అరెస్ట్ చేస్తే టీడీపీ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు. టీడీపీపై బురదజల్లి పోవాలన్నది వైసీపీ యోచన సత్యమేవ జయతే" ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుంది.

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఉచితపరీక్షలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రజా ఆరోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు మండలంలోని శనగపాడులో ఆర్‌బికె సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీపీ మార్కపూడి గాంధీ, పెనుగంచిప్రోలు జడ్పీటీసీ సభ్యురాలు వూట్ల.నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతో పాటు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుందని, అలాగే అధికారుల తో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యానికి రక్షగా ఉండబోతుందని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిసర.సైదులు, డాక్టర్ సృజన, ఎంపీటీసీ కీసర లోకేశ్వర రావు, సచివాలయం కన్వీనర్లు చిన్న బాబురావు, రాజరత్నం, ఎస్ కె.దూద, క్రీస్తు బాబు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సుజాత కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-విజయవాడ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దివ్య జ్యోతి సమాఖ్య స్వయం సహాయ సంఘం సభ్యులు ఎ.సుజాత కుటుంబానికి సమాఖ్య తరుపున సంఘం సభ్యులు స్వచ్ఛంధంగా రూ.80 వేలను ఆమె కుమార్తె ఎ.జయశ్రీ దుర్గ పేరున డిపాజిట్ చేశారు. అదే ప్రమాదంలో జయశ్రీదుర్గ తన రెండు కాళ్లు విరగటంతో నిస్సాహాయ స్థితిలో ఉంది. దీంతో సంఘం సభ్యులు స్పందించి ఆ పాపకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. 6వ డివిజన్ నందు నివాసం ఉంటున్న బాధిత కుటుంబానికి వియజవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏసీజీ కె.శంకుతల ద్వారా బుధవారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఈ ఫణికుమార్, సీఓ కొండబాబు, సమాఖ్య కోశాధికారి భూమల సత్య పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ప్రవేశించిన బ్రూక్ బాండ్ తాజ్ మహల్ టీ

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట : ప్రముఖ టీ బ్రాండ్, తాజ్ మహల్ టీ, విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన తమ తాజాబహిరంగ ప్రచారానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేషన్ ను అందుకున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ జంక్షన్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బిల్‌బోర్డ్, ఈ రకమైన ఆవిష్కరణలలో మొదటిదన్నారు. తాజ్ మహల్ టీకి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేషన్‌ను జిడబ్లు ఆర్ ప్రతినిధి స్వప్నిల్ దంగరికర్, అధికారిక న్యాయనిర్ణేత, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా ఏ పి ఎసిఅందించారు. బిల్‌బోర్డ్ ను ఆవిష్కరించటం సర్టిఫికేషన్‌ను అందుకోవటంపై హిందుస్థాన్ యూనిలీవర్, బెవరేజెస్ అండ్ ఫుడ్స్ హెడ్ శివకృష్ణమూర్తి మాట్లాడుతూ, "ది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్రికార్డ్స్ ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద పర్యావరణ ఇంటరాక్టివ్ బిల్‌బోర్డ్‌గా 'మేఘ్ సంతూర్' కు గుర్తింపు పొందినందుకు మేముసంతోషిస్తున్నామన్నారు.తాజ్ మహల్ టీకి విజయవాడ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి, ఈ అసాధారణ అనుభవాన్ని సృష్టించడం అనేది హిందుస్థానీ శాస్త్రీయసంగీతంతో మనకు బాగా సరిపోయే విధంగా నగరానికి కృతజ్ఞతలు తెలిపారు.

డెట్టాల్, ఎన్డీటీవీ 'బనేగా స్వస్త్ ఇండియా' 10వ సీజన్ ఆవిష్కరణ సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): : భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన న్యూస్ నెట్వర్క్ ఎన్డీటీవీ, విజయవంతమైన 10వ సీజన్ 'బనేగా స్వస్త్ ఇండియా'తో మళ్లీ వచ్చింది. ఇది భారతదేశపు అతి పెద్ద ప్రజా ఆరోగ్యం గురించిన ప్రచారం. భారతదేశం వ్యాప్తంగా ఆరోగ్యం, సంక్షేమం, ఐక్యతలను ప్రోత్సహించడానికి ఈ మైలురాయి సమయం ఒక దశాబ్దపు అచంచలమైన నిబద్ధతకు చిహ్నంగా నిలిచింది. 'బనేగా స్వస్త్ ఇండియా' డెట్టాల్ భాగస్వామ్యంతో ఎన్డీటీవీలో తొమ్మిదేళ్ల క్రితం ఆరంభమైంది. ఈ 10వ సీజన్ ప్రచారానికి అంబాసిడర్ గా ఆయుష్మాన్ ఖురానా వ్యవహరిస్తున్నారు.

పాత రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 2.0 విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని నందిగామ మండల దస్తా వేజలేఖరుల సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు, బుధవారం నందిగామ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల సంఘం యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర ప్రగడ శేషగిరిరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కార్డు ప్రేమర్ 2.0 విధానం లో కొత్త సాఫ్ట్వేర్ సరిగా అమలు కావడం లేదని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సర్వర్లు సరిగ్గా పని చేయకపోవడం రిజిస్ట్రేషన్లు రెండు మూడు కన్నా ఎక్కువ కావడం లేదని తెలిపారు, ఈ విధానం ద్వారా అనుభవం, అవగాహన లేని గ్రామ వార్డు సచివాలయాలలో ఈ కొత్త విధానం అమలపరుస్తూ రిజిస్ట్రేషన్లు చేపడితే ప్రజలు పలు రకాల సమస్యలు ఇబ్బందులకు లోనవుతారని యూనియన్ సభ్యులు తెలిపారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానాన్ని వ్యతిరేకి స్తూ దస్తావేజు లేఖర్ల సంఘం సభ్యులు చేపట్టిన నిరసన ప్రదర్శనలు నాలుగో రోజుకు చేరింది, ప్రభుత్వం వెంటనే కొత్త విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు పరచాలని యూనియన్ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఈ నిరసన ప్రదర్శనలో దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు హనుమంతరావు, వీరభద్రరావు, సరేష్, అప్పారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ ఉద్యోగి అదృశ్యం

ష్యూరిటీ ఉన్న లోన్ కట్టలేక ఆత్మహత్య చేసుకుంటానని లేఖ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విద్యుత్ ఉద్యోగి అదృశ్యమైయ్యారు. ఈ ఘటన గురువారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ష్యూరిటీ ఉన్న లోన్ కట్టలేక ఆత్మహత్యకు చేసుకుంటానని లేఖ రాసి అదృశ్యమయ్యారు. రామవరప్పాడుకు చెందిన మంగేశ్వరరావు(42) విద్యుత్‌శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. రుణాలకు ష్యూరిటీ ఉండటం, హోమ్ లోన్స్, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఈక్రమంలో ఈనెల 3వతేదీన రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులతో నిద్రపోయారు.ఉదయం లేచి చూసేసరికి మంగేశ్వరరావు ఇంట్లో లేరు, ఇంట్లో ఓ లేఖ రాసి ఉంది. తాను ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నానని ఆత్మహత్య చేసుకుంటానని కుటుంబ సభ్యులకు లేఖ దొరికింది. దీంతో కుటుంబ సభ్యులు పటమట పోలీసులను ఆశ్రయించారు.ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఎం.వి.ఆర్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : సెప్టెంబర్ మాసంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలల్లో తమ కళాశాల కు చెందిన 3 గురు విద్యార్థులు కు ఎల్ ఎన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లో ఉద్యోగ అవకాశాలు సాధించారని యమ్ వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఏడు కొండలు తెలిపారు.గవర్నర్ పేటలోని యమ్ వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రాంగణ ఎంపికల్లో అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఏడు కొండలు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ 2023 విద్యార్థులు గత నెల 28వ తేదీన నగరంలో ఎల్ ఎన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందన్నారు.ఈ ఎంపికల్లో 3 గురు విద్యార్థులకు ఉద్యోగ అవకాశం లభించిందని తెలియజేసారు.అర్హత సాధించిన విద్యార్థులను సదరు కంపెనీ ఏడాదికి 2.5 లక్షలకు పైగా వేతనం ఇవ్వడం గర్వకారణం గా ఉందని పేర్కొన్నారు.హైదరాబాద్ లో విద్యార్థులకు ఎల్ ఎన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఉపాధి కల్పించిందని చెప్పారు.మహిమ రాణి , నవ్యశ్రీ, సుధ రాణి ఉపాధి అవకాశాలు పొందినట్లు తెలియజేసారు. తమ కళాశాల చైర్మన్ ముత్తవరపు.శ్రీనివాస బాబు విద్యార్థులను అభినందించారని వెల్లడించారు. క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించడం కారణంగానే కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.విలేకరుల సమావేశంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం విభాగాధిపతి డాక్టర్ పి.బాలకృష్ణ, తెలిపారు.ఈ కార్యక్రమం లో టి అండ్ పి ఆఫీసర్ విజయ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ కృష్ణ పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని పెండ్యాల గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు "జగనన్న ఆరోగ్య సురక్ష" కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం భద్ర పేదలకు వరం ఆరోగ్య సురక్ష ప్రజలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని దానికనుగుణంగా మంచి పాలనను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్య కార్యకర్తలు,ఆశా వర్కర్లు, వాలంటీర్లు ఇంటికి వచ్చి ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసు కుంటున్నారు. ప్రతి ఒక్కరికి ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి మందులు ఇస్తారని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.. రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించటమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం రాష్ట్రంలోని వైద్యరంగంలో సీఎం వైఎస్ జగన్ విశేష మార్పులు తెచ్చారని ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇప్పటికే గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని.. 108, 104 నూతన వాహనాలు,ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని జబ్బులకు వైద్య చికిత్సలు చేర్చి పేదలకు మరింత మంచి జరిగేలా పని చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జున రావు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

8న ఎం.జె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ఎం జె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో హాస్పిటల్ 37వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మెగా వైద్య శిబిరాన్ని ఈనెల 8న నిర్వహించినట్లు సంస్థ అధినేత ఎంజె నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని హాస్పటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, బిఎండి, ఆర్థోపెడిక్స్ కన్సల్టేషన్, డిజిటల్ ఎక్రే, జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్, డైటీషియన్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వైద్య శిబిరం మొత్తం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఎమ్మారై స్కాన్ 2500 రూపాయలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వైద్య శిబిరాన్ని పురస్కరించుకుని ఈనెల ఆరవ తేదీన హెల్త్ అవేర్నెస్ క్యాంపస్లో భాగంగా చైల్డ్ ఒబసిటీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నగరంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఎలక్యూషన్ పోస్టర్ ప్రజెంటేషన్ పై పోటీలను నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎనిమిదో తేదీన హాస్పటల్ వార్షికోత్సవ వేదికపై ముఖ్యఅతిథి చేతుల మీదగా నగదు బహుమతులు అందజేయబడతాయి అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ వంశీ కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

కనుమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గంపలగూడెం : కనుమూరు గ్రామ సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నాడు తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ .రక్షణ నిధి ప్రారంభించారు . ఈ ఆరోగ్య సురక్ష క్యాంప్ నకు గ్రామ ప్రజలు హాజరై దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సీజనల్ వ్యాధులకు ఉచితంగా వైద్య సహాయం పొందారు . ఈ క్యాంపులో గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తిరువూరు వైద్య సిబ్బంది, పాల్గొని వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మాతా శిశు సంక్షేమ శాఖ వారు పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి. బాల కృష్ణా రెడ్డి, గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శృతి, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్, తిరువూరు పిల్లల వైద్యులు వాసవి, తిరువూరు ఆర్థోపెడిక్ వైద్యులు భాను తేజ ఐ సి డి ఎస్ అధికారులు మండల స్థాయి అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరుకు. సర్వారెడ్డి, గోగులమూడి. చెన్నకేశవరెడ్డి, చావా. వెంకటేశ్వరరావు, ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట. శామ్యూల్, గ్రామ సర్పంచ్ మంద. మారేసరి, ఉప సర్పంచ్ అట్లూరి. వెంకటకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చెరుకు .భాస్కర్ రెడ్డి ,గ్రామ సచివాలయ సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

7న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మింత్రా అతిపెద్ద పండుగ ఫ్యాషన్ మహోత్సవం బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌ను ప్రకటించింది. మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ నాల్గవ ఎడిషన్‌లో ఆరువేల కన్నా ఎక్కువ బ్రాండ్‌లు 23 లక్షలకు పైగా స్టైల్స్‌తో, సౌందర్యం, జీవనశైలిలో గతంతో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద ఎంపికల మిక్సింగ్‌ను అందిస్తుంది. పండగ కార్నివాల్ సమయంలో ఎనిమిది మిలియన్ల వినియోగదారులు షాపింగ్ చేస్తారని సంస్థ ఆశిస్తోంది. ప్లాట్‌ఫారమ్‌పై మార్క్యూ వార్షిక పండుగ షాపింగ్ బొనాంజా ఈనెల 7 నుంచి ప్రారంభమవుతుంది. మెట్రోయేతర నగరాలలోని వినియోగదారుల కోసం ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌ల నుంచి ఐదు లక్షలకు పైగా కొత్త స్టైల్స్‌ను సంస్థ జోడించింది. ఈ ఏడాది, ప్లాట్‌ఫారమ్‌పై షో స్టాపర్లు, బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ ప్రత్యేకతలు, రివార్డ్‌లు వంటి పండుగ ఆధారిత వర్గాలను ప్రదర్శించేందుకు అనువుగా నిర్మాణాలకు కూడా యాక్సెస్‌ను అందిస్తుంది.

ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్ పాలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తున్నదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలు, ప్రతిపక్షాలు స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని కోల్పోయారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. జిల్లా కాపు నాయకురాలు గంటా మౌనిక మాట్లాడుతూ టీడీపీ, జనసేన పొత్తుతో రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ భూస్థాపితం అవటం ఖాయమని అన్నారు.

NRI INSTITUTE OF TECHNOLOGY
Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA
Best Industry connect Autonomous Institute with NAAC (A) & NBA
Agiripalli (M), Krishna (Dt.), A.P., Ph : 9391878787, 9394686868
APEAPCET SPOT ADMISSIONS -2023-2024 (B.TECH)
Applications are invited for Spot Admissions to fill the vacancies. Application has to be submitted to Administrative Oficer in Administrative building on or before 07/10/2023
Admissions will be made as per the guidance of Convenor APEAPCET 2023. At the time of admission, original certificates should be submitted and prescribed fee should be paid. The admission made at this institute is provisional and subjected to ratification by the Convenor, APEAPCET 2023.
For Admissions Contact : 9390686868, 9391878787
Date : 04/10/2023 Dr. R. VENKATA RAO, Chairman